జన నీరాజనం

- అందరి అడుగులు పాతపట్నం వైపే
- సాధికార బస్సు యాత్రకు తరలివచ్చిన ప్రజలు
- మారుమూల గ్రామాల నుంచి వచ్చిన గిరిజనం
- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలకు అండగా నిలిచిన పాతపట్నం



బస్సు యాత్రకు వచ్చిన జనసందోహంలో ఓ భాగం

ఎల్.ఎన్.పేట/పాతపట్నం/హిరమండలం/మెళియాపుట్టి/కొత్తూరు: పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో సామాజిక సాధికార బస్సు యాత్ర ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాతపట్నం జనప్రభంజనంగా మారింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించేందుకు, ఎమ్మెల్యే రెడ్డి శాంతికి అండగా నిలిచేందుకు మేము ఉన్నామంటూ మారుమూల గ్రామాల్లో ఉన్న గిరిజనం తరలివచ్చారు. మేము సైతం అంటూ రైతులు, మహిళలు, యువతీయుకులు ఉత్సాహంగా వచ్చి జగనన్న సంక్షేమ పథకాలకు అండగా నిలిచారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన జగనన్న సైన్యంతో సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతంగా జరిగింది. పాతపట్నం, హిరమండలం, మెళియాపుట్టి, ఎల్.ఎన్.పేట, కొత్తూరు మండలాల నుంచి ఎంపీపీలు రెడ్డి జ్యోతిలక్ష్మి, దొర సావిత్రమ్మ, పిఏసీఎస్ అధ్యక్షులు కొల్ల కృష్ణ, చింతాడ సూర్యనారాయణ, మిరియాపల్లి శ్యామసుందరరావు, ఎవి సురేష్, బాలరాజు, పార్టీ అధ్యక్షులు పెనుమజ్జి విష్ణుమూర్తి, మీసాల రామకృష్ణ, సవిరిగాన ప్రదీప్,బూర్లె శ్రీనివాసరావు, పల్లి యోగి, సారిపల్లి ప్రసాదరావు, జెడ్పీటీసీ గూడ ఎండయ్య, కామక భాగ్యలక్ష్మి, పార్టీ నాయకులు బైపోతు ఉదయ్‌కుమార్, బి రామకృష్ణ, కొండాల అర్జునరావు, ఎం తాతయ్య, లుకలాపు సుధీర్, లోచర్ల మల్లేశ్వరరావు, పనుకు మోహనరావు, రెడ్డి రామారావు, గెదేల సూర్యం, బమ్మిడి ఖగేశ్వరరవు, తూలుగు ప్రవీన్, గండివలస ఆనందరావు, ఎనుగుతల సూర్యం, ఎన్ని ధనుంజరావు, తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న నవరత్నాల ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ నారాయణమూర్తి



ఆకట్టుకున్న వేషధారణలు



బస్సు యాత్ర పాల్గొన్న రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు



పాతపట్నంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వై.వి.సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కుర్చీలపై ఎక్కి నాయకులకు అభివాదం చేస్తున్న ప్రజలు



హిరమండలం నుంచి బైక్‌లపై ర్యాలీగా వెళ్తున్న కార్యకర్తలు, నాయకులు



బస్సు యాత్రలో నాయకులు, శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం

క్లుప్తంగా

వైవీ సుబ్బారెడ్డికి సత్కారం



వైవీ సుబ్బారెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పార్టీ నాయకులు

సారవకోట: మండల కేంద్రంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారావును నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సత్కరించారు. పాతపట్నంలో జరిగే సామాజిక బస్సు యాత్ర సందర్భంగా పార్టీ మండల కార్యాలయానికి వచ్చిన ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. విశాఖపట్నం ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, కళింగ వైశ్య కార్పొరేషన్, యాత కార్పొరేషన్, నగరాల కార్పొరేషన్, పొందర కార్పొరేషన్ చైర్మన్, చైర్ పర్సన్‌లు అంధవరపు సూరిబాబు, పిళ్లా సుజాత, పిల్లి సుజాత, రాజాపు హైమావతి, పార్టీ మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జ్ బెందాళం పద్మావతి, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్ని ధనుంజయరావు, లైవ్‌స్టాక్ డవలప్‌మెంట్ అసోసియేషన్ చైర్మన్ నక్క తులసీదాస్, సర్పంచ్‌లు శంకరబాబు, దండాశి, ఇప్పి షణ్ముఖరావు, పార్టీ నాయకులు వరుదు దేవీ ప్రసాద్, వెలమల సింహాచలం, శలపాక శ్రీనివాసరావు, పల్లి కృష్ణారావు, యాళ్ల శ్యామసుందరరావు, పారశెల్లి తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలి



అలుదులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషిచేయాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. మండలంలోని అంగూరు, అలుదు గ్రామాల్లో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ జెండాను బుధవారం ఆవిష్కరించారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, కళింగ వైశ్య కార్పొరేషన్, యాత కార్పొరేషన్, నగరాల కార్పొరేషన్, పొందర కార్పొరేషన్ చైర్మన్, చైర్ పర్సన్‌లు అంధవరపు సూరిబాబు, పిళ్లా సుజాత, పిల్లి సుజాత, రాజాపు హైమావతి, పార్టీ మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జ్ బెందాళం పద్మావతి, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్ని ధనుంజయరావు, లైవ్‌స్టాక్ డవలప్‌మెంట్ అసోసియేషన్ చైర్మన్ నక్క తులసీదాస్, సర్పంచ్‌లు శంకరబాబు, దండాశి, పార్టీ నాయకులు వరుదు దేవీ ప్రసాద్, వెలమల సింహాచలం, రావాడ శ్రీనివాసరావు, కళ్యాణం శ్రీను పాల్గొన్నారు.

అంచనా బడ్జెట్ ఆమోదం

పొందూరు: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అంచనా బడ్జెట్ ఆమోదం పొందిందని ఎంపీడీఓ సీపాన హరిహరరావు తెలిపారు. 2023–24 సవరణ బడ్జెట్, 2024–25 అంచనా బడ్జెట్ ఆమోదం పొందాయి. 2023–24లో ఆదాయం రూ.32.65 కోట్లు, వ్యయం రూ.32.62 కోట్లు, మిగులు బడ్జెట్ రూ.3.30 లక్షలు, 2024–25 అంచనా బడ్జెట్ రూ.32.88 కోట్లు, వ్యయం రూ.32.83 కోట్లు, మిగులు బడ్జెట్ రూ.4.64 లక్షలగా మండల పరిషత్ సభ్యులు ఆమోదించారు. ఎంపీటీసీలు కిల్లాన సూర్యారావు, వండాన శ్రీదేవి, వడగ పద్మావతి, వడగ పార్వతి, రమణ, లింగాల రాజయ్య పాల్గొన్నారు.

టీడీపీది దుష్ప్రచారం

సారవకోట: మండలంలోని పెద్దలంబ పంచాయతీ మూగుపురం గ్రామం నుంచి 26 మంది ఇటీవల మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సమక్షంలో ఆ పార్టీలో చేరినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని సర్పంచ్ ఇప్పి షణ్ముఖరావు తెలిపారు. సారవకోట వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ విలేకర్లతో మాట్లాడారు. టీడీపీకి చెందిన 6 కుటుంబాల వారికి మరలా కండువాలు వేసి వైఎస్సార్‌సీపీ నుంచి 26 మంది వెళ్లినట్లు ప్రకటించుకున్నారన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి



నవీన్ (ఫైల్)

నరసన్నపేట: స్థానిక కోవెల వీధిలో గల మణికంఠ హోటల్ ఎదురుగా గత నెల 29న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కొత్తపల్లి పవన్ (22) చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. రెండు ద్విచక్ర వాహనాల ఢీకొన్న ప్రమాదంలో పవన్ గాయపడ్డారు. కుటుంబ సభ్యులు శ్రీకాకుళంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతునికి తల్లిదండ్రులు అప్పన్న, రాములమ్మ ఉన్నారు.

సచివాలయాలతో గ్రామస్వరాజ్యం



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వై.వి.సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం/ఎల్ఎన్‌పేట/పాతపట్నం/మెళియపుట్టి/కొత్తూరు: గ్రామాల్లో సచివాలయాల ఏర్పాటుతో గ్రామస్వరాజ్యం తీసుకుచ్చిన ఘనత సీఎం జగన్‌హన్‌రెడ్డికే దక్కుతుందని స్పీకర్ తమ్మినేని సీతారాం, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా గురువారం పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో బూరగాంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.20 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.17 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. పల్లె ముంగిటకే పాలన తీసుకువచ్చామన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేశామన్నారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గానికి నవరత్నాల రూపంలో రూ.3 వేల కోట్లను సీఎం జగన్ అందించిన విషయాన్ని గుర్తుచేశారు. జిల్లాను సస్యశ్యామలం చేసేందు సాగు, తాగునీటి ప్రాజెక్టులు నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. మరోసారి వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టిస్తుంది

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్



విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, ఎల్ఎన్ పేట, కొత్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని తిరిగి సీఎం చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టిస్తుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పాతపట్నంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు. జిల్లాలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ నిర్మాణం పూర్తయ్యిందని, మూలపేట పోర్టు నిర్మాణంలో ఉందన్నారు. హిరమండలం నుంచి వంశధార నీటిని ఉద్దానం తీసుకెళ్లే ప్రాజెక్టును పూర్తి చేశారని చెప్పారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చారని అన్నారు. బడుగుల కోసం 139 కులాలకు గాను 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని చెప్పారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ హయాం తర్వాత మళ్లీ వైఎస్ జగన్ హయాంలోనే జిల్లాలో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలో అన్ని స్థానాలతో పాటు ఎంపీ స్థానంలోనూ వైఎస్సార్ సీపీని గెలిపించి సీఎంకు కానుక ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ బడుగుల కోసమే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల కోసం దాదాపు రూ.1500 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. సంక్షేమ పథకాల రూపంలో రూ.1800 కోట్లు ఇచ్చారన్నారు. 900 మంది గిరిజనులకు పట్టాలు మంజూరు చేసి రైతు భరోసా కూడా ఇచ్చారన్నారు. ఈ నియోజకవర్గానికి మంచినీటి కోసం రూ.250 కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు, ఫిరాయింపు ఎమ్మెల్యే కలమట వెంకటరమణ వంశధార నిర్వాసితులకు అన్యాయం చేస్తే.. వైఎస్ జగన్ ఆదుకున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లోనూ పార్టీని గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, నర్తు రామారావు, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, నవరత్నాల కన్వీనర్ నారాయణమూర్తి, అంధవరపు సూరిబాబు, వంగపండు ఉష, డోల జగన్, జిల్లా మహిళ అధ్యక్షురాలు చింతాడ మంజు, పాల వసంత రెడ్డి, సీఏసీఎస్ చైర్మన్ ఎం.శ్యామ్, నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిలలి సుజాత, కూరాకుల కార్పొరేషన్ చైర్ పర్సన్ రజని, పొందర కార్పొరేషన్ చైర్ పర్సన్ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పొందూరు: గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామ ని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని బురిడికంచరాం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరిస్తూ, సమస్యలు తెలుసుకున్నారు. పథకాల కోసం ఎవరికీ ఎటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. జగనన్నను మరోసారి సీఎంను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీ పీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, నాయకులు బాడాన సునీల్‌కుమార్, గంట్యాడ రమేష్, బొత్సరమణ, పీరుసాహెబ్, పిన్నింటి అప్పలనాయుడు, వాళ్లరమణ పాల్గొన్నారు.

తడిసిన, రంగుమారిన ధాన్యంను కొనుగోలు చేయాలి..

తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని అధికారులకు స్పీకర్ ఆదేశించారు. బురిడికంచరాంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దళారీ వ్యవస్థ నిర్మూలన జరిగిందన్నారు. ఏడీఏ శ్రీనివాసరావు, ఏఓ బెండి బాబ్జి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



వృద్ధుడి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న స్పీకర్ తమ్మినేని సీతారాం